ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాతీయ వార్తలు

తేదీ 02-07-2025 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. కార్పోరేట్ ఆసుపత్రుల్లో పేదలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.
2. అర్హత కలిగిన నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు.
3. పాశ మైలారం సిగాచి పరిశ్రమలో జరిగిన ఘోర దుర్ఘటనలో 40 మంది చనిపోయారని కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ తెలిపారు.
4. మేడారం మహా జాతర వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు జరగనుందని పూజారుల సంఘం ప్రకటించింది.

**సీఎం**

కార్పోరేట్ ఆసుపత్రుల్లో పేదలకు తక్కువ వ్యయంలో మెరుగైన వైద్యం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. బంజారాహిల్స్ లో AIG హాస్పిటల్ ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. హైదరాబాద్ లో మెరుగైన వైద్యం అందుబాటులో ఉండడంతో 66 దేశాల నుంచి అత్యధిక మంది వైద్య చికిత్సల కోసం హైదరాబాద్ కు వస్తున్నారని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రూపొందిస్తున్న రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ లో హెల్త్ టూరిజం ఒక చాప్టర్ గా ఉంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఆరోగ్య శ్రీ ద్వారా

పేదలకు  10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యాన్ని అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో AIG ఛైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

డెస్క్

**YADADRI**

అర్హుత కలిగిన నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో మంత్రి ఇవాళ పర్యటించారు. యాదగిరి గుట్ట మండలం , సైదాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారులు ఎగ్గిడి స్వప్న బాల మల్లేశ్ గృహ ప్రవేశ కార్యక్రమంలో ప్రభుత్వం విప్ , ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యతో కలిసి పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంపిన పట్టు వస్త్రాలను లబ్దిదారుడి కుటుంబానికి అందచేశారు. గ్రామంలోని శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ , ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు , అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మంత్రి వెంట ఉన్నారు.

(PTC)

**NLG – DIST REVIEW MEETING**

ప్రభుత్వ పథకాలకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి వాటి అమలుకు అధికార యంత్రాంగం కృషి చేయాలని నల్లగొండ జిల్లా ఇంచార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. నల్లగొండ కలెక్టరేట్ లో జరుగుతున్న ఉమ్మడి జిల్లా సమీక్ష సమావేశానికి మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి లతో పాటు నల్లగొండ , సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల కలెక్టర్లు , ఉన్నతాధికారులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా విద్య , వైద్యం, వ్యవసాయం, భూభారతి, ఇందిరమ్మ ఇళ్లు , వంటి అంశాలపై మంత్రులు సమీక్ష నిర్వహిస్తున్నారు.

(PTC)

**PASHA MAILARAM SECRETARY/MEENAKSHI NATARAJAN:**

పాశ మైలారం సిగాచి పరిశ్రమలో జరిగిన ఘోర దుర్ఘటనలో 40 మంది చనిపోయారని కంపెనీ సెక్రటరీ వివేక్ కుమార్ తెలిపారు. క్షతగాత్రులకు ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందిస్తున్నామని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. మృతుల కుటుంబాలకు కోటి రూపాయల పరిహారంతో పాటు గాయపడిన వారికి పూర్తి వైద్యం అందిస్తామని , అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రమాదానికి రియాక్టర్ పేలుడు కారణం కాదని , జరిగిన ఘటనపై దర్యాప్తు కొనసాగుతుందని చెప్పారు.
కాగా, ప్రమాద స్థలాన్ని ఏఐసీసీ తెలంగాణ ఇన్చార్జీ మీనాక్షీ నటరాజన్ పరిశీలించారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ, తదితరులు ఆమె వెంట ఉన్నారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బందితో మాట్లాడి ప్రమాదం వివరాలను, కొనసాగుతున్న సహాయక చర్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. బాధితుల బంధువులను పరామర్శించారు. అండగా ఉంటామని వారికి భరోసా ఇచ్చారు.

(PTC, సంగారెడ్డి)

**SIRCILLA**

గిరిజన ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం అని రాజన్న సిరిసిల్ల జిల్లా గిరిజన సంక్షేమ అభివృద్ధి అధికారిణి సంగీత అన్నారు. వీర్నపల్లి మండలం జవహర్లాల్ నాయక్ తండాలో పీఎం ధర్తీ అభా జన జాతీయ అభియాన్ , జన భగీదరి అభియాన్ పథకంలో భాగంగా నిర్వహిస్తున్న అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ... ఈ పథకం ద్వారా గిరిజన గ్రామాలలో సంపూర్ణ అభివృద్ధిని సాధించడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలుపుతూ...

**వాయిస్ బైట్ - సంగీత**

(PTC)

## బ్రేక్

**MEDARAM JATHARA**

మేడారం మహా జాతర తేదీలను పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు , కార్యదర్శి చందా గోపాల్ రావు ప్రకటించారు. వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు జాతర జరగనుందన్నారు. 28న సారలమ్మ , 29న సమ్మక్క చిలకలగుట్ట నుంచి గద్దెలకు చేరుకుంటారు. 30న భక్తులు మొక్కులు చెల్లించుకుంటారని పూజారులు తెలియజేశారు. 31న అమ్మవార్ల వనప్రవేశం ఉంటుందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

వాయిస్ బైట్.... సిద్దబోయిన జగ్గారావు

కాగా, మేడారంలో దాదాపు 110 కోట్ల రూపాయలతో శాశ్వత అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయని మంత్రి సీతక్క మరొక ప్రకటనలో తెలిపారు. కోట్లా ది మంది భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్టు మంత్రి సీతక్క తెలిపారు.

(PTC)

**ALERT**

కేంద్ర ప్రభుత్వ పథకాల పేరిట జరుగుతున్న సైబర్ మోసాల పై అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ పోలీసులు ట్వీట్ చేశారు. పీఎం కిసాన్ పేరిట వాట్సాప్ గ్రూపుల్లో షేర్ అవుతున్న ఫేక్ పోస్టులపై తాజాగా స్పందించారు. అపరిచితులు పంపించే సందేశాలకు స్పందిస్తే మోసపోతారని హెచ్చరించారు.

(DESK)

**ASIFABAD**

ఆసిఫాబాద్ జిల్లాలో రేపటి నుండి 8వ తేదీ వరకు సదరన్ శిబిరాలను నిర్వహించనున్నట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి దత్తారావు చెప్పారు. రక్తహీనత రుగ్మత , సికిల్ సెల్, తలసేమియా, ఎముకలు, మూగ, చెవిటి, మానసిక వైకల్యం, కంటి చూపుకు సంబంధించి ఈ సదరం క్యాంప్ జిల్లా ఆసుపత్రిలో నిర్వహించడం జరుగుతుందని వివరించారు.

(PTC)

**NAGAR KURNOOL**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత మండలం వంగూరు , పోల్కంపల్లి ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ స్థాయిలో రూపుదిద్దుకోనున్నాయి. రాష్ట్ర విద్యా కమీషన్ సూచన మేరకు పైలట్ ప్రాజెక్టు కింద ఒక్కో పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం 12 కోట్ల రూపాయలను మంజూరు చేస్తుంది. ఈ సందర్భంగా వంగూరు మండల విద్యా శాఖ అధికారి మురళీమోహనా చారి ఆకాశవాణితో మాట్లాడుతూ...

**వాయిస్ బైట్ - మురళీమోహనా చారి**

కాగా, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో వంగూరులో, పోల్కంపల్లిలో తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసింద ని కూడా మురళీమోహనా చారి తెలిపారు.

పిటిసి, నాగర్ కర్నూల్

**TS RAINS**

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈవాళ , రేపు ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్ , మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి , ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఈరోజు వర్షాలు కురుస్తాయని తెలియజేసింది. జిల్లాల్లో ఈదురుగాలులు వీయనున్నాయని తెలియచేసింది. హైదరాబాద్ తో పాటు పరిసర ప్రాంతాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి ఒ మోస్తరు వర్షం లేదా ఉరుములుతో కూడిన వర్షం పడనుందని వెల్లడించింది.

(DESK)

**HYDRAA**

ఈ వానాకాలం సీజన్లో హైదరాబాద్ ముంపు ప్రాంతాల్లో అత్యవసర సేవల కోసం 4 వేల మంది సిబ్బందితో హైడ్రా పూర్తి స్థాయిలో సమాయత్తమైంది. ఇప్పటికే 150 మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాలను క్షేత్రస్థాయిలోకి దించింది. వీరు ఒక్కో షిఫ్టులో నలుగులు చొప్పున 3 షిఫ్టుల్లో పని చేయనున్నారు. ఇలా 150 మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాల్లో మొత్తం 18 వందల మంది ఉంటారని హైడ్రా ఒక ప్రకటనలో తెలిపింది.

(DESK)

**SRISAILAM PROJECT**

శ్రీశైలం జలాశయానికి భారీగా వరద ప్రవాహం కొనసాగుతోంది. ప్రాజెక్టులోకి వస్తున్న వరద 63,156 క్యూసెక్కులు కాగా, 35,315 క్యూసెక్కుల నీటిని కిందికి వదులుతున్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ఇప్పటి వరకు 875 అడుగుల వరకు నీరు వచ్చి చేరింది. ప్రస్తుతం ప్రాజెక్టులో 164 టిఎంసీల నీటి నిల్వలు ఉన్నాయని , ఎడమ జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతుందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు.

(DESK)

**BHADRADRI**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ రోహిత్ రాజ్ సూచించారు. నదులు , వాగులు, వంకలు, చెరువులు పొంగి ఉధృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి వరద నీరు ప్రవహిస్తున్నందున పాదచారులు, వాహనాలతో రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

(PTC)